ఆంధ్రభూమి వివిధ వ్యాసావళి

ఆదివారం 25-7-1971

చమత్కార చాటువులు

ఒకరోజు శ్రీ కృష్ణదేవరాయలు సాహిత్య గోష్ఠి జరుపుచూ, అష్టదిగ్గజాలవైపు తిరిగి అన్యాపదేశంగా కొన్ని పద్యాలు చెప్పమని కోరాడట వెంటనే పెద్దన్నగారైన పెద్దనకవి లేచి

రంతుల్మానుమ కక్కుటాధమదరిద్ర
ప్రుద్రకుం దాంగణా
ప్రాంతో లూక మూల తండుకకరా
గానంబు చేకొవ్విదు
ర్దాంతాలీల విశేష లీపిణ పణాం
తర్మాంన సంతోవీత
స్యాంతుండైన కగేంద కదిదట నీజం
బాటమలీ సాగునే

అంటూ తనకు గల ఉన్నత స్థితిని తల్చుకొని మిగిలిన వారిని హేళనచేస్తూ అన్యాపదేశంగా పద్యాన్ని చెపా డట. ఈ పద్యాన్ని వినగానే మిగిలిన కవులందరకు పళ్ళుమండింది అందులోనూ అరణపు కవి ముక్కు తిమ్మన్నగారికి అరికాలి మంట నెత్తికెక్కింది కయ్యాలు పెట్టడం, తటస్థత వినోదం చూసూ ఆనందించటం ప్రభువులందఱకూ పరిపాటే రాయలవారు మునిగుసిగ నవ్వులు నవ్వుతుంటే నంది తిమ్మన్న లేచి

స్థాన విశేష మాత్రమున తామర
పాకున నీటిబొట్టు నిన్
మాని మౌ కీకటబనుచు బోల్చిన
మాతనయింత గర్వమా
మానవతి శిరోమణుల మాలిక
లందును గూర్చవత్తు వో
తానుకలియ్య వత్తువో! విశాసము
నిత్తువో విల్వఁడెత్తువో

అంటూ పెద్దన్నగారి పెద్ద తనాన్నే యి తిపొరున్నూ చెప్పినపద్యం విని పెద్దన గారి ముఖం చిన్నదై పోయిందట.

ఈనంపటన నాడురాయల ఆస్థానంలో జరుగలేదనుకొన్నా నాడు పండితుల మధ్య మత్సరాలుండేవేమి నిర్వివాదాంశమైన విషయం

తెలుగు సాహిత్యంలో చాటు పద్యాలు కోకొల్లలు. ఏదో ఒక సందర్భమునందు సమయమునకు సరిపోవునట్లు రసవంతముగా చెప్పబడిన పద్యములనే చాటువులందురు శబ్దరత్నాకరమందు దీనికి ప్రియమైన మాటయనియేఅర్థము కవులు సందర్భోచితముగా చెప్పు పద్యములు, పడవలెడ్డు అని శబ్దార్థ చంద్రిక తానిశ నిమంటువును యివే అర్థములు నిచ్చుచున్నవి గానీ సరియైన నిర్వచనమీ పద మునకు తెలుగు నిఘంటువులందు దొరకుటలేదు

"వినువారి హృదయములకు చమత్కారము నొదవించి ఉల్లాసమునుకలుగజేయు మాటలను చాటువులందురు". చమత్కారమైన యిట్టి మాటలే ఛందోబద్ధములైనచో వానిని చాటుపద్యములందురు - అని తెలుగు విజ్ఞాన సర్వస్వము(ఆరవభాగము పుట-66)

కవియైన ప్రతివానికి దైనందిన సమస్యలు, రాగద్వేషముల భావ సంచలనము తప్పనిసరి అట్టి కవి హృదయమునందొక విషయముపై తీవ్రమగు భావసంచలనము కలిగినప్పుడు దాని ని ఆశుకూపమున వెలువడజేసిన యెడల ఆ పద్యమే చాటు పగును. ఆంధ్రదేశములో ప్రచారమున నున్న చాటువులను పరిశీలించినచేవలము వేములవాడ భీమకవి వంటివారు చాటు రూపముననే నేటికిని స్మరింపబడుచున్నారు అప్పకవివంటి మహాలాక్షణికులు లక్ష్యములు నొసంగునపుడు అనేక విన్నపాంద్రకవుల చాటుపద్యములను ప్రమాణీకరించినారు.

ప్రాచీనకాలము నుండియు యను శుతబుద్ధి కవిని సన్మానింపవెనట. ఇట్టిదే మగావచ్చుచున్న చాటువులు అని పరామర్శించు విషయమునకలదే యనేక రకములుగా విభజింపవచ్చును. అందునునివి సందర్భానుసారముగా చెప్పబడు నవిగావున పే కృష్ణాంశములు చెప్పెడిశైలి మారిపోవుచుండును. చాటుపద్యములను స్థూలముగా.

1 చారిత్రక చాటువులు
2 అన్యాపదేశ చాటువులు
3 సమస్యాపూరణ చాటువులు
4 నుతినిందా చాటువులు
5. హాస్య చాటువులు
6 చమత్కార చాటువులు

వీటిలో ఒక్కొక్క దానిని ప్రత్యేకముగా పరిశీలించుటయే ప్రస్తుత వ్యాస ముఖ్యోద్దేశము.

1. చారిత్రక చాటువులు: నేటికి తలించుచుండిన అనేక చాటువులవలన మన ప్రాచీన చరిత్ర కొంతవరకును తెలియుచుండినది ఇట్టిచారిత్రక విషయములను తెలియజేయు చాటువులనే చారిత్రికచాటువులందురు. కవి యీ పద్యములను చెప్పునప్పుడాతని యుద్దేశ్యమిదిగాకపోయినను యీ పద్యములు నేటికి జనుల నోట నివసించుటవలన మనకు అనేక చారిత్రికాంశములు యిందు లభ్యమగుచున్నవి

ఏన చరిత్రయందు కృష్ణదేవరాయల నిరనకాలము కీ శ. 1529యాలేక 1535 యో నిశ్చయముగా తెలియుటలేదు క్రింది చాటువు 1535యే నరియెనదని తెలియజేయుచున్నది.

కోరనయాచక ప్రతతి కూరిని
పద్దశనందు చుదఁగా
నార్యయ శాలివాహన శకాబ్దముల త్రియ
గా బ్లిపోములం
దారణపత్సరంబుననిదాపు దినంబున
మామశుద్ధపు,
ష్టే. రవివాసరంబున నృసింహునిశృష్టుడు
దేరె స్వర్గమున్

ద్వారకనున్న కృష్ణుఁడవతార నమా వినిని
జెందుకైపడన్,
శ్రీనాథుని చాటువులు నాటి సాంఘిక రాజకీయ విషయములను తెలియజేయుచున్నవి.

అన్యాపదేశ చాటువులు: చెప్పదలచిన విషయమును భంగ్యంతరముగా యెడుట గలవారికి యెవరినియుద్దేశించినదోతెలియునట్లు చెప్పుటయే యీ చాటువులందలి ముఖ్య విశేషము ఇట్టిచాటువులు తెలుగున కంటె సంస్కృతమున హెచ్చుగాగలవు

దాతయైన యొక మహారాజువద్దకునొక కవి వెళ్లగా రాజు విసిగించుకొనెనట. అప్పుడు కవి ఆరాజునెట్లు నుముఖునిగా చేసుకొన్నాడో చూడుడు:

కింజాతోసి చతుష్పథే! పునతర
ప్యాయోసి కిం భాతూ
ఛన్నశ్చేత్పరిలోసికిం ప్రభరైః
పూర్ణోవికింనన్నతః?
హేనద్వ్యక్షి సహస్య సంప్రతిరం
కాశాశిఖా కర్షణ
బ్రేదాహోటన కంజనాని జనతన్సై
రేవదుశ్చేష్టి తః

(ఓ తూ తప్ప క్షమా: నీవు నిన్ను జనులు కొన్నపట్టుకొని గుంజు చున్నారని, విజ్ఞులుచున్నారని, రాళ్లతో దువ్వుచున్నారని భేదపడుచున్నావే? యిది యెనరితప్ప నీ తప్పేగదా: నీవు నల్వురు నడుచునటి చతుష్పథమున ఏల మొలిచితివి? మొలిచితివిపో నీడగల దానివేయై తివి. తిరిగి ఫలించితివి పైగా యెందుకు వంగితివి ఇని న్యయంకృతాపరాధములే కదా).

ఇది విని రాజు సంతోషాంతః కరణుడై కవిని సన్మానింపవెనట. ఇట్టిదే యొకరో కవిశాకమూరి యెలయజన్మనిని చెప్పిన పద్యమును చూడుడు

బాలుడు కేశలంబెలిన
దాళవలెన్దలితగ: బాధింపన్
దాళవలె దాత యితరుల
కేలావతి శాకమూగ యెలయజన్నా

ఇ నమస్యాపూరణ చాటువులు: సమస్యాపూరణము అష్టావధాన శతావధానమునందు ప్రచురమైన విషయము. ఇట్టి అవధాన సమయములందు పూరించిన పద్యములను తనచుట్టును గలవారిని సంతోషపఱచుటకై చారిచ్చిన వివిధ సమస్యలను పూరించుటవలన యీ సమస్యాపూరణ చాటువులేర్పడుచున్నవి తెలుగు వాఙ్మయమునందిట్టి చాటువులు లెక్కకు మిక్కిలిగా గలవు సుగ్రీవుని యెడమ కాలు తునకము గఱచెన్"అను సమస్య నెవ్వరో యొక కవి యెంత చక్కగా పూరించెనో చూడుడు

అగ్గారవు నడివీధిలో
నృగహముగ్ధ బొమ్మలాట నేర్పున
నాడన్

విగహములెత్త మఱచిన
సుగ్రీవుని యెడమ కాలు తునకముఁ
గఱచెన్

4 నుతి, నిందా చాటువులు: స్తుతించుటయు నిందించుటయందు మాత్రమే అతిశయోక్తి వహింపవలను నిందికొఱకు పద్యము నుపయోగింపనపుడు అది చమత్కారజనకముగానుండుట చాటు పద్యలక్షణము. క్రింది నుతివద్యమునందు శాస్త్రార్థ సూత కాండమంత్రితి యెవరో కవి యెట్టుపోగడినాడో పరికింపుడు.

కాండా విద్యాసి కాండ భూతారివృధ
గ్రివేయశైలే యసా
కాండా టాడిపవేతు మాతుల ఖలా
శాశ్రవం తమరు
త్కాండా ఖండలతుండ పాండర
యశః కర్పూర పేటీ భవ
త్కాండా: రాయనవంతి శాస్త్రధరుని
కాండా దండనాథాగ్రణీ

నిందకుదాహరణముగా క్రింది పద్యములను పరిశీంపుడు దేవలూరి శేశవరెడ్డి యనునాతఁడొక కవీశ్వరుఁడు త్రోవనరుగుచుండగా ఓహో కవీశ్వరుల! యనిగేలి చేసెనట! కొపమువేడెత యాకవీశ్వరుఁడీ పద్యమును జెప్పెను

వీ పట్టినట్టునోరను
వి పట్టదదేమినీకువీ పేలందున్
దీవయు రుచిపుచెనానీ
శేపట్టునదేవలూరు శేశవరెడ్డీ

ఈ పద్యము శేశవరెడ్డికి సరియైన జవాబిచ్చినది ఐనను ఆతడు కోపము నజచుకొనవలసినదియేగానీ కవిని యిట్లు చెప్పితినని అడుగుటకు వీలులేదు కారణమిందు నిందాగర్భితముగా నుండుటయే

5. హాస్యచాటువులు: ఒకసందర్భమున కవి వదుగురునభ్యుల మనస్సు రంజింపజేయుటకు హాస్యముగానుండునట్లు చెప్పెడి చాటువులు ఈచాటువులను తెలుగున బాలగాగలవు కొన్ని ఉదాహరణముకిప్పబడినవి చూడుడు

తీట (గజ్జి :

ప్రథమం పాజి గృహీ తా
పశ్చాదారూఢ జఘనభాగా
నఖముల లాన యోగ్యా
రమయతి రామేవ మామియం
పామా

మొదటపాణిచే గ్రహింపబడి, తరువాత జఘనభాగమెక్కి, నఖముల లాన యోగ్యమై కాంతవలె నన్నురంజించుచున్నది

బాకలివానితో జగడములు పడలేక
ఒకకవి
దాఁకి వానితోడ జగడాలు పడలేక
నిరిగలాఁడు పట్టుచీరగట్టె
శివుఁడు తోలగప్పె సీయని మది
రోసి
భైరవుండు బటఁబాటవేసె

అని చెప్పెను మరియొక కవియెవరో పొగచుట్టనుగూర్చి దాని మహిమను ఎట్లు చెప్పుచున్నాడో చూడుడు.

పొగ దావనేర్చి భీముడు
పగరన్ బొగరదఁబె నాజి బాహా
కిత్రిస్
పొగ్రదావని దుర్యోధనుఁ
డిగిలించెను రణములోనని హిహి
యనుచున్

ఈ హాస్యచాటువులు సందర్భమునను సరించి వివిధరీతులలోహాస్యరసముచిప్పిలజేయును. తెలుగుసాహిత్యమునందు కావ్య జగతులోలేని హాస్యరస నిర్వహణము చాటువులందు సుష్ఠుగాగలదు. చమత్కారమైన చాటువులు ఇవి పొడుపుకవిత్వంటివి చిత్తవిచిత్రమైన సంధితో బాలురు ఒకరినొకరు వృచ్ఛించుకొను సమస్యలవంటివే అనేకములు పద్యరూపమున చాటువులుగా ప్రచారమునందున్నవి తలుగునం దిట్టివి మిక్కుటము ప్రత్యేకమిట్టి సమస్యలజెప్పు శతకము దీని భావమేమి తిరుమలేశ అను మకుటముతోగలదు కావ్య వాఙ్మయమున నిట్టి సమస్యలుకొన్ని కొలవి గోగరాజ సింహాసన ద్వాత్రింశికయందు గలవు క్రింది సంస్కృతుల చాటు సమస్యను చూడుడు

వృక్షాగ్రవాసీ నర పక్షిరాజః
చర్మాంబరధారీనర భోమయాశీ
తినేత్రధారీనరశూలపాణిః
జలంధరః పర్శిఫలోగ్ని మేఘః

(వృక్షముపైనుండునుగానీ పక్షిరాజు చర్మమును ధరించునుగానీ భోజనయాజి గాడు మూడు కన్నులవాడునుగానీ ముక్కుటిగాడు అదియేదిః కొబ్బరికాయ)

ఈ చాటువునందు సమాన ధర్మములు గల కొన్నింటిని చెప్పుకు అదికాని దేదియని ప్రశ్నించుచున్నది. ఉండెడివిషయము నేదాచి వేరొకవిధముగా చెప్పెడి చాటువులను గలవు

చెక్కుల పసగలిగుండును
చక్కని గుబ్బలనెసంగి సొరై
యుండున్
చిక్కుగొక గడియలోపల
మక్కువ నలిగాదు చూడ మహి
మదలిలోన్-జోదులతలువులు

చెప్పదలచిన విషయమును సూటిగా చెప్పకయొంక తిరుగుడుగా చెప్పుట మరియొక చాటువులందలి ముఖ్యలక్షణము ఇందు ప్రఖ్యాత పురాణపాత్రల విభిన్న బంధుత్వములు భంగ్యంతరముగా చెప్పబడినవి

(మిగతా రేపు వేజీలో)

అవంచ సత్యనారాయణ

"గాలివాన"

సరోజ అందంగా ముస్తాబయింది ఆ చలని సాయంత్రంలోని తియ్యదనాన్ని సంపూర్ణంగా అనుభవించాలనే తహ - తహతో చాలా అందంగా తయారయింది ఆఖరిసారిగా అద్దంలో తన్ను తాను చూచుకొని మహామురిసి పోయింది "ఈ పాలరంగు చీరలో ఈ గులాబిరంగు జాకెట్టులో మోహన్ తనను చూచి చాలా పెద్ద కవిత్వమే చెబుతాడు" అనుకొంది ఈ ఊహ రాగానే ఆమె మేను ఆనందంతో పులకించిపోయింది ఓ మాట నిండుగా నవ్వుకొని ఇంటోంచి బయట అడుగు పెట్టగానే ఆమెకొసమే కాచుకూర్చున్న చలని విరిగాలులు ఆమెను చుట్టుముట్టాయి. అందు కామెకు కోపం వచ్చింది. "వెధవగాలులు." అని గొణుక్కొని తెల్ల జరిలొంగును భుజం చుట్టు ప్రప్పుకొంది నడక ప్రారంభించింది మధ్యలో చేతివానిని ఓ మారు చూచుకొని కంద్లింత జేసుకొని "బాబోయ్! అప్పుడే పది నిమిషాలు అ ల స్యం అయింది! అక్కడ మోహన్ ఆలస్యాన్నిభరించలేక పూలనోగడ్డినోసలపేసుంటాడు లేదా తన కోసం పరుగెతు కొనుంటాడు" అనుకొంది అలా అనుకొని మరొక్కమారు మధురంగా మృదువుగా నవ్వుకొంది. నడకలో వేగం హెచ్చించింది అప్పుడే గాలి నుడులు తిరిగింది దాంతో రోడ్డుమీదున్న చెత చెదారం సరోజ ముందు నృత్యం చేయటం ప్రారంభించాయి సరోజ తన తెల్లచీర మాసిపోతుందేమోనని భయపడి వాటి నృత్యం మరో ప్రాణిని వలకరించే దాకా ఆగిపోయింది ఇంతలో ఆకాశంలో మేఘాలు దట్టంగ క్రమ్మి ఆ సాయంకాలాన్ని చీకటిగా మార్చాలని గట్టిగా ప్రయత్నం చేస్తున్నాయ్ సరోజ ఆకాశం వైపు కోపంగా చూచింది " వెధవ వాన! వెధవగాలి "కనిగా తిట్టుకుంది " ఏమైనా సరే ఇవాళ మోహన్‌ను కలుతాల్సిందే" అని నిర్ణయం చేసుకొంది ఆ నిర్ణయంతోనే బస్టాప్ చేరుకొంది బస్సు వచ్చే దిశను చేతివానిని ఓ మారు పరీక్షగా చూచుకొని దీర్ఘంగా నిటూర్చింది బస్టాప్‌లో ఇద్దరు ముగ్గురు మాత్రమే ఉన్నారు రోడ్డుమీద బాలా మంది ఆకాశం మీద మేఘాల ఐకమత్యాన్ని చూచి భయపడి పారిపోతున్నారు. మళ్ళీ గాలి గట్టిగా వీచింది రోడ్డుమీద దూళి దుమారం ఎవ్వరినీ లెక్క చేయకుండా హాయిగా స్వేచ్ఛగా తేలిపోసాగాయి అందులో ఓ అణువు తెరచి ఉంచబడిన సరోజ కనుపాపలోకి తేలిగ్గా దూరిపోయింది. ఫలితంగా సరోజ కండ్లలో కన్నీళ్లు తిరిగాయి. "ఛీ పాడు ప్రకృతి! సినిమాలలో కథా నాయికా నాయకులకు ప్రకృతి కొంత అనుకూలంగా ఉంటుంది" అని బాధ పడుతూ చేతి బ్యాగ్‌లోని కర్చీఫ్ బయటకు తీసింది ఇంతలో ఎలక్ట్రిక్ దీపాలు తెల్లగా వెలిగాయి. సరోజకు తన చుట్టూరా చీకటి తొలగిపోయినందుకు ధైర్యం ఉత్సాహం కలిగాయి కానీ వెంటనే వర్షం ప్రారంభమయింది ఆకాశంలోంచి టపటప చినుకులు పడుతుంటే సరోజ గుండె దడదడ కొట్టుకోసాగింది. అందుకే కనరాని ఇంద్రుణి ప్రార్థించింది "భగవాన్! ఈ గాలి దుమారాన్ని తొలగించి నన్ను మోహన్ దగ్గరకు చేర్చు ఇక నుంచి రోజూ నీ పటానికి పూజ చేసాను" అని కానీ ఇందుడు కనికరించలేదు వైగా అప్సరసలు చెన్నున్న కట్టాన్నుక తాను సంతోషిస్తున్నట్లుగా "భళి భళి" అని ఉఱుము రూపంలో అరిచాడు నరకివైపు గట్టిగా వస్తోన్నారు చల్లదేమో లోకంలో ఆ వస్తోన్నారు పెద్ద వానగా మారి-సరోజ నీడకు చేరే లోపలే ఆపి వీరెను పూరిగా తడిసింది ఇంతలో విద్యుద్దీపాలు ప్రజల ఇక్కట్లను చూడలేక గట్టిగా కండు మూసుకున్నాయి తక్షణం పరిసరాలు గురింపుక మనుషులు పశే ఆవేదన అరుపులతో ఆ ప్రదేశం భయంకరంగా మారిపోయింది పై లోకంలో ఇంద్రుడు విలువైన బంగారు హారాన్ని సరకి మీద విసిరాడేమో లోకంలో నా మెఱుపు మెరసి మాయమయింది ఆ మెరుపు జనావళికి ఎంతో మేలు చేకూర్చింది.

మళ్ళీ చీకటి...సరోజ గుండెలో భయం గూడుకట్టుకొంది "తాను వానా రాకముందే ఇంటికి పోయినా బావుండేదేమో. తాను కష్టాలను కొని తెచ్చుకొందేమో"

వెంటనే మరోరకం ఆలోచనలు "తను మోహన్‌తో తప్పకుండా వస్తానని బాగానం చేసింది ఆ బాగ్దానం నిలబెట్టుకోకపోతే ప్రేమకు విలువేముంటుంది ..

అక్కడ మోహన్ తనలాగే తడిసిపోయిఉంటాడు. చలికి వణికిపోతుంటాడు ఉంగరాల జుట్టంతా చెదరిపోయి ఉంటుంది"...ఇక ఆలోచించలేకపోయింది

"ఛీ పాడువాన" వానను మరొక్కమారు తిట్టుకొంది. "నిజంగా ఇప్పుడే ఇక్కడే మోహన్ ఉంటే ఎంతబావున్నో తనను ఈగాలి వాన నుంచి రక్షించేవాడు జానపదచిత్రాల్లో మాదిరిగా తనను ఎత్తుకుపోయి ఏ సురక్షిత ప్రాంతంలోనో చేర్చవేసేవాడో!...ఈ ఊహరాగానే ఆపెకు సిగ్గేసింది బుగ్గలు ఎర్రబడ్డాయి

"అబ్బ మోహన్ ఎంతమంచివాడు! అమృత హృదయుడు! తానేకాదు ఎవరైనా సరే కష్టాలలోఉంటే సహించలేడు ఓపొరి సరిగా ఇలాంటి పరిస్థితులలోనే ఓయువతిని ఒక దుర్మార్గుడు ఏదో చెయ్యబోతే మోహన్ రక్షించిన సంఘటన— అలాగు చెప్పేసే తనగుండె జలదరించింది

(మిగతా రేపు వేజీలో)

'రాంబాబు'

'హ్లో! ప్రసాద్‌గారు" అన్నటువంటి సీట్ టోన్ విన్పించగానే ఉలిక్కిపడుగా చుట్టూ పరికించాడు ప్రసాద్

ఎవరు లేరని ధైర్యం చేసుకొని చుట్టు ప్రక్కల చూశాక "హల్లో శ్యామలగారా" "ఉ...స్కా...రిమండి" అన్నాడు చిరునవ్వుతో

"అబ్బ ఏమిటండి ఎప్పుడు సారు చెప్పాను మీకు నేను విడ్ చేసినప్పుడల్లా వినయంగా నోటారా నమస్కారమండి శ్యామలగారు అనొద్దని."

అంది శ్యామల తెచ్చిపెట్టుకొన్న చిరుకోపంతో

"ఐయామ్ వెరీ వెరీ సారీ దేవీగారికి కోపమొచ్చినట్టుంది చూడండి శ్యామలగారు ఇలా మీకు ముక్కు మీద కోపం ముంచె ముందు ముందు చాలా కష్టం మీకే కాదు అందరికి మీ పేరు శ్యామల అనే కంటే ఏ దుర్గ అనో లేక కాళీదేవి అనో పెటుకుంటే ఎంతో బాగుండేది అన్నాడు ప్రసాద్ మునివంటిలో క్రింది పెదవి కొరుకుతూ దీరగ చూశాడు "ఆ... ఏవన్నారు నేను చేదు పర్చుకోవాలా అయితే నేను మాట్లాడనేమో చూడండి" అంది మూతి ముడ్చుకొని

"అదిగో! ఇప్పుడు చెప్పండి మీకు ముక్కు మీద వుంది కోపం ఏదోనరదా కంటే ప్రతిదీ మీరు మరి సీరియస్‌గా తీసుకుంటారేః నేను అసలే ప్రిగావుండే మనిషిని..." అర్థాంతరిలో ఆపాడు ప్రసాద్.

"ఆ... మీ ప్రిగనెస్ రోజూ చూసునే వున్నాంగా మగ వాళ్ళంటే సిగ్గు ఆడ వాళ్ళంటే భయం. అబ్బ! ఏం కోతలు కోస్తారండి నిజంగా అబద్ధాలు పెట్టి మీరు పుట్టారేమో" అంటూ ఎత్తిపొడిచినట్టు మాట్లాడింది శ్యామ్ సైన్‌గా కళ్ళు తిప్పుతూ

"ఆ... చూడండి. మీ మాటలకేం గానీ నేను యింటికెళ్లాలి ఒక బాయ్ ఫ్రెండుకి టెలిఫోన్చేసాను ఒహుశ వెయిట్ చేస్తుంటాడు మళ్ళీ కలుసాను ఏం. ప్లీజ్ మీరే అనుకోకండి మళ్ళీ ఎప్పుడు కలుసారు? అంటూ సర్రీస్‌కిమిపనీ వచ్చిన్లా ఒక దాని వెట ఒకటి అడగేశాడు ప్రసాద్

"ఆ... అవునేండి, మీరు గరల్ ఫ్రెండ్స్‌కి ట్రైం యిచ్చే దెర్యం మీకులేదని నాకు తెలుసునుగా "అంది శ్యామల నన్నగా నవ్వుతూ

"అబ్బ! ఎప్పుడూ నన్ను అనడమే గాని... మీరింతకి చెప్పలేదు నన్ను ఎప్పుడు? ఎక్కడ కల్సుకోమంటారు" అన్నాడు ప్రసాద్ కాలర్ సర్దుకుంటూ

"ఎక్కడో ఎందుకు ఈవినింగ్ అరింటి ఇంటికే వెచ్చెయ్యండి తీర్గిన్లా మాటాడుకుందాం తప్పకరావాలి రాకపోతే యికజన్మంలో మీతో మాట్లాడను" అంది శ్యామల వెనుదిరిగి

"అలాగే" అంటూ రూమ్ వైపుకు నడకసాగించాడు ప్రసాద్

* * *

రూమ్‌కొచ్చిమెల్లిగాసాద్ వెలిగించిఅస్త్రం గిన్నె పెట్టాడు ఉడికే ట్రైం ఎలాగో ఉంటుందికదా అని మెల్లిగా ఈజి ఛైర్‌లో నడుం వాల్చాడు ప్రసాద్ పాడు ఆలోచనలు తేనెతెట్టుని ఈగలు ముసురుకోనారంభించాయి. శ్యామల తత్వమే వేరు ఒక ప్రత్యేకమైన మన సత్వం శ్యాముది ఎంత కోమలమైన మనసు చెప్పాలంటే పరో మనసే ముచ్చట లాడాలి అసలు శ్యాముని అర్థంచేసుకోవాలంటే మామూలు వ్యక్తులనలు లాభంలేదు స్పెషల్ ఎం ఏ సైకాలజీ మెయిన్ వాదయినా శ్యాముని అర్థం చేసుకోడంలో ఫెయిల్ అవుతాడేమో నన్న భయం కలుగక మానదు ఒక నిమిషంలో కోపం... మరో నిమిషంలో జాలి... ఆప్యాయత... అనురాగం... శ్యాము ఒక్కోసారి దోరజీలో గుక్క తిప్పుకోకుండా అలా ప్రీగామాట్లాడేసుంటే గంటలుకూడా క్షణాల్లా యిచే దార్లిపోతాయి ఇవన్నీ శ్యామల ప్రత్యేకమైన ఫీచర్స్. ఆమె కళ్ళలో ఏదో అమాయకత్వం తొంగి చూసుంటుంది. అందుకే శ్యాముని తను ఎంతో లైక్ చెస్తాడు శ్యాముకూడా అంతే. తను వాళ్ళింటికి వెళ్ళితే చాలు "ఆరోజు భోజనమే మానేసినుండి. అదేమిటి శ్యాము యింతా నువు భోంచెయ్యలేదా? బాగా చీకటిపడింది. ఇక నేను వెళతాను." అంటూ నేను లేవబోతే "అదేమిటి ప్రసాద్ అప్పుడేవెళ్ళిపోతారా? మీరు మాటాడితే భోజనమేచెయ్యబుద్ధేయడంలేదు అసలు ఎందుకో ఆకలే అన్పించడంలేదు అయినా మీ కనలు ఎప్పుడూ యింటికెస్ దాన్గా" అంటూ బంగారుమాటి పెటి అటువైపుగా తిరిగింది. ప్లీజ్! దేవి గారు కాంతసే... వుంటాను" అన్నాడు ప్రసాద్ శ్యామ్‌ని ఉద్దేశించి

శ్యాము ఎంతో అదృష్టవంతురాలు. పేరెంట్స్‌తోపాటు సిస్టర్స్ అంతావున్నారు ఇక్కడికి పదిహేనుమైళ్ళదూరంలోవున్న మెలవరంలో కొద్దిగా అసి వుందీట. దాన్ని చూసూ అక్కడే వుండారు శ్యాము యిక్కడ పెనల్ ఫార్మసీ పాలిటెక్నిక్‌లో చేసుంది శ్యాము ఎంతో బిలియంట్ క్లాసు ఫస్టు మిస్ అయితే ఆరోజు భోజనంతో పాటు అన్నీ మానేసుంది. ఒట్టి అమాయకురాలు. ఎంతో కలుపుకోలు లేడీస్‌లో యిలా ఫ్రీగా సోషల్‌గా మిక్సయేవాళ్ళు బహు కొద్దిమంది అందుకనే శ్యాముని తను ఎంతో లైక్ చేస్తాడు ఆమె కోపంలో ఎన్నన్నా సరే సహిస్తాడు ... కారణం ఆమె మళ్ళీ ఎంతో పశ్చాత్తాపపడి మళ్ళీ ఎక్యూజ్ మీ మొదలు కన్నీళ్ళతో ముగిస్తుంది తన అమాయకత్వపు ధోరణిని శ్యాము నవ్వులో ఒక ప్రత్యేకత వుంది శ్యాము పెద్ద అందంగా లేకపోయినా పరవాలేదు. ఎర్రగా వున్నవాళ్ళలో జతకాకష్టాయినా నలటివాళ్ళతో పోలిసేమ్మాత్రం అన్యాయం చేస్తున్నామనిపిస్తుంది. నల్లటి రాళ్ళకుల జుట్టు ఆమె స్పెషాల్టి. ఆమె చిరునవ్వు మిత్రులకు నాకాల్టీ ఈమాట తనస్వంతం కాదు. కాలేజి అమ్మాయిలు యినాని మన్‌గా పదానం చేసిన బిరుదు, ఉన్న దాంట్లో టిప్‌టాప్ అంత్ అప్పటికిగా వుండడం ఆమె ఎడిక్షన్ బ్యూటీ తనకి కలియుగ పవరాబ్దుడు సాధారణ నామధేయం. బెగ్గర్ మొదలు బర్గలర్ వరకు ప్రతివాళ్లకి తెలుసు తన ప్రవర్తన తన ఆరేళ్ళ యూనివర్సిటీ "యం. కాం" "లా" నర్సింగులో అనేక సీతాకోక చిలుకల్ని చూశాడు కానీ శ్యాములాంటి ఫ్రీగా వుండే వ్యక్తిగా లంవేసిన దొరకలేదు సరికదా ఎప్పుడు తటస్థవల్లేదు అయినా శ్యామ్ తనను ఎంతో ఆకర్షించింది. ఆకర్షణ సింగిల్ వేటాఫిక్ లా వుంటే సరిపోదు. యిద్దరి మధ్య వున్నపుడే దాని అరానికి నిజమైనరూపం చేకూరుతుంది శ్యామ్‌కు తనకుమధ్య పరిచయం చాలా విచిత్రంగా జరిగింది

ఆ రోజు- వానాకాలం కాకపోయినా సన్నగా తుప్పరపడుతోంది. సన్నతుప్పలోంచికి వెంయిద్దాను. ఒహుశ వెయిట్ చెస్తుంటాడు మళ్ళీ కలసాను ఏం. ప్లీజ్ ఏమీ అనుకోకండి మళ్ళీ ఎప్పుడు కలుసారు? అంటూ సర్రీస్‌కిమిపనీ వచ్చిన్లా ఒక దాని వెట ఒకటి అడగేశాడు ప్రసాద్

"ఆ... అవునేండి, మీరు గరల్ ఫ్రెండ్స్‌కి ట్రైం యిచ్చే దెర్యం మీకులేదని నాకు తెలుసునుగా "అంది శ్యామల నన్నగా నవ్వుతూ

"అబ్బ! ఎప్పుడూ నన్ను అనడమే గాని... మీరింతకి చెప్పలేదు నన్ను ఎప్పుడు? ఎక్కడ కల్సుకోమంటారు" అన్నాడు ప్రసాద్ కాలర్ సర్దుకుంటూ

"ఎక్కడో ఎందుకు ఈవినింగ్ అరింటి ఇంటికే వెచ్చెయ్యండి తీర్గిన్లా మాటాడుకుందాం తప్పకరావాలి రాకపోతే యికజన్మంలో మీతో మాట్లాడను" అంది శ్యామల వెనుదిరిగి

"అలాగే" అంటూ రూమ్ వైపుకు నడకసాగించాడు ప్రసాద్

* * *

రూమ్‌కొచ్చిమెల్లిగాసాద్ వెలిగించిఅస్త్రం గిన్నె పెట్టాడు ఉడికే ట్రైం ఎలాగో ఉంటుందికదా అని మెల్లిగా ఈజి ఛైర్‌లో నడుం వాల్చాడు ప్రసాద్ పాడు ఆలోచనలు తేనెతెట్టుని ఈగలు ముసురుకోనారంభించాయి. శ్యామల తత్వమే వేరు ఒక ప్రత్యేకమైన మన సత్వం శ్యాముది ఎంత కోమలమైన మనసు చెప్పాలంటే పరో మనసే ముచ్చట లాడాలి అసలు శ్యాముని అర్థంచేసుకోవాలంటే మామూలు వ్యక్తులనలు లాభంలేదు స్పెషల్ ఎం ఏ సైకాలజీ మెయిన్ వాదయినా శ్యాముని అర్థం చేసుకోడంలో ఫెయిల్ అవుతాడేమో నన్న భయం కలుగక మానదు ఒక నిమిషంలో కోపం... మరో నిమిషంలో జాలి... ఆప్యాయత... అనురాగం... శ్యాము ఒక్కోసారి దోరజీలో గుక్క తిప్పుకోకుండా అలా ప్రీగామాట్లాడేసుంటే గంటలుకూడా క్షణాల్లా యిచే దార్లిపోతాయి ఇవన్నీ శ్యామల ప్రత్యేకమైన ఫీచర్స్. ఆమె కళ్ళలో ఏదో అమాయకత్వం తొంగి చూసుంటుంది. అందుకే శ్యాముని తను ఎంతో లైక్ చెస్తాడు శ్యాముకూడా అంతే. తను వాళ్ళింటికి వెళ్ళితే చాలు "ఆరోజు భోజనమే మానేసినుండి. అదేమిటి శ్యాము యింతా నువు భోంచెయ్యలేదా? బాగా చీకటిపడింది. ఇక నేను వెళతాను." అంటూ నేను లేవబోతే "అదేమిటి ప్రసాద్ అప్పుడేవెళ్ళిపోతారా? మీరు మాటాడితే భోజనమేచెయ్యబుద్ధేయడంలేదు అసలు ఎందుకో ఆకలే అన్పించడంలేదు అయినా మీ కనలు ఎప్పుడూ యింటికెస్ దాన్గా" అంటూ బంగారుమాటి పెటి అటువైపుగా తిరిగింది. ప్లీజ్! దేవి గారు కాంతసే... వుంటాను" అన్నాడు ప్రసాద్ శ్యామ్‌ని ఉద్దేశించి

శ్యాము ఎంతో అదృష్టవంతురాలు. పేరెంట్స్‌తోపాటు సిస్టర్స్ అంతావున్నారు ఇక్కడికి పదిహేనుమైళ్ళదూరంలోవున్న మెలవరంలో కొద్దిగా అసి వుందీట. దాన్ని చూసూ అక్కడే వుండారు శ్యాము యిక్కడ పెనల్ ఫార్మసీ పాలిటెక్నిక్‌లో చేసుంది శ్యాము ఎంతో బిలియంట్ క్లాసు ఫస్టు మిస్ అయితే ఆరోజు భోజనంతో పాటు అన్నీ మానేసుంది. ఒట్టి అమాయకురాలు. ఎంతో కలుపుకోలు లేడీస్‌లో యిలా ఫ్రీగా సోషల్‌గా మిక్సయేవాళ్ళు బహు కొద్దిమంది అందుకనే శ్యాముని తను ఎంతో లైక్ చెస్తాడు ఆమె కోపంలో ఎన్నన్నా సరే సహిస్తాడు ... కారణం ఆమె మళ్ళీ ఎంతో పశ్చాత్తాపపడి మళ్ళీ ఎక్యూజ్ మీ మొదలు కన్నీళ్ళతో ముగిస్తుంది తన అమాయకత్వపు ధోరణిని శ్యాము నవ్వులో ఒక ప్రత్యేకత వుంది శ్యాము పెద్ద అందంగా లేకపోయినా పరవాలేదు. ఎర్రగా వున్నవాళ్ళలో జతకాకష్టాయినా నలటివాళ్ళతో పోలిసేమ్మాత్రం అన్యాయం చేస్తున్నామనిపిస్తుంది. నల్లటి రాళ్ళకుల జుట్టు ఆమె స్పెషాల్టి. ఆమె చిరునవ్వు మిత్రులకు నాకాల్టీ ఈమాట తనస్వంతం కాదు. కాలేజి అమ్మాయిలు యినాని మన్‌గా పదానం చేసిన బిరుదు, ఉన్న దాంట్లో టిప్‌టాప్

భారత వైమానిక దళంలో
మేల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ల రిక్రూట్‌మెంట్

భారత వైమానిక దళంలో ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ల రిక్రూట్‌మెంట్ అర్హులైన అభ్యర్థుల దిగువ కార్యక్రమం ప్రకారం పరిశీలించబడును

తేది	సమయం	ప్రదేశం
2-8-1971 సోమవారం	ఉ 10-00 గంటలు	ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు ఎయిర్‌ఫోర్స్ సేవన్, బేగంపేట, హైదరాబాద్-19 (బోయినపల్లి వద్ద)

అర్హత నిబంధనలు

(ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనుండి పురుష అభ్యర్థులు

(బి) వయస్సు: అభ్యర్థులు 20 మరియు 24 1/2 సం. మధ్య వయస్సు కలిగివుండవలెను
(సాంకేతికులకు) ఎమ్ ఏ/ఎమ్ ఎస్‌సి రెండవ తరగతి లేదా ఉన్నత తరగతి డిగ్రీ కలిగివున్నట్లయితే వారి విషయంలో 27 1/2 సం. వరకు ఉన్నత వయః పరిమితి సడలింపు గలదు

(సి) విద్యాయోగ్యతలు: అభ్యర్థి దిగువ తెల్పిన లేదా అంతకంటె ఎక్కువ యోగ్యతలు కలిగి వుండవలెను
(1) బి ఎ (ఆనర్స్/బి ఎస్‌సి (ఆనర్స్)
(2) బి ఎ/బి ఎస్‌సి మరియు బోధనా డిప్లొమా
(3) బి ఎ/బి ఎస్‌సి గుర్తించిన విద్యాసంస్థలో ఒక సంవత్సరం బోధనానుభవం.

(డి) శరీరస్థాయిలు: (1) ఎత్తు: 152.40 సెంటీమీటర్లు (5')
(కనీసంగా కొలబడినవి) (2) బరువు: 48 కిలోగ్రామ్స్ (106 పౌను)
(3) ఛాతీ: 76.20 సెంటీ (30")
గాలి పీల్చినపుడు 81.28 సెం.మీ (32")
దృష్టి. వినికిడి ఆరోగ్యము, సాధారణ స్థాయిలో వుండవలెను
కావలసిన సర్టిఫికెట్: విద్యాయోగ్యతలు, బోధనానుభవం, వయస్సు రుజువు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ తేవలెను

జీతం, అలవెన్సులు	బేసిక్ వేతనం	ఇతర చెల్లింపులు
సార్జెంట్స్	రు 165-5-18	కరువుభత్యం అలవెన్సు ఇంటరం
ప్లయిట్ సార్జెంట్స్	రు. 203-5-218	రిలీఫ్, హెయిర్‌కటింగ్, వాషింగ్
వారెంట్ ఆఫీసర్	రు 252-10-282	కోటింగ్ అలవెన్సులు మరియు
మాస్టర్ వారెంట్ ఆఫీసర్	రు 292-10-322	ఉచిత భోజనం పాక్షిక దళలో వసారాలు, వసతి క్రీడలు వైద్య చికిత్స యివ్వబడును

ఎంట్రీపదవి:- తుదిగా ఎన్నికైనవారిని గ్రూప్ II లో సార్జెంటుగా చేర్చుకోబడును

సేవ అర్హత:- సర్వీసు అవసరాలనుబట్టి సంవత్సరానికి 60 రోజులు మరియు 30 రోజుల క్యాజువల్ సెలవు

సర్వీసు కాలం:- 6 సం రిజర్వుతోపాటు 15 సంవత్సరాల కాలం ఎయిర్‌మన్ (కంబాటెంట్)గా అభ్యర్థిని చేర్చుకోబడును ఇండియాలోగాని విదేశాలోగాని పనిచేయవలెను పదవ సం వయస్సు వరకు సర్వీసు పొడిగింపుగలదు

ఎన్నిక:- అభ్యర్థులు సెన్సు జనరల్ నాలెడ్జి, గణితములో వ్రాత పరీక్షకు హాజరు కావలెను వ్రాతపనులు కీలకములు పెన్సిళ్ళు అచ్చుకోవలెను గణిత పరీక్షలకు జామెట్రీ బాక్స్‌కూడా తెచ్చుకోవలెను పైపరీక్షలకు తమ స్వంత ఖర్చుపైన హాజరు కావలెను-ఈ సెంటరీలో పరీక్షకు హాజరయిన అభ్యర్థులు ఎన్‌రోల్‌మెంటుకు పిలువనివారుకూడా వ్రాత పరీక్షకు హాజరగుటకు అర్హులు అయితే వారు పైన పేర్కొన్న నిబంధనలన్నిటినీ పూర్తి చేయగలిగి వుండవలెను ముఖ్యంగా వయస్సు: ఎన్నిక ఎన్‌రోల్‌మెంటు యోగ్యతమరియు ఖాళీల సంఖ్యనుబట్టి వుండును.

అర్హులైన అభిలాషగలవారు ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు సికిందరాబాద్‌లో 2-8-1971 సోమవారం ఉదయం 8-00 గంటలకు పైన పేర్కొన్న ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావలెను

davp 682 (128) 71

మీ మోటరుకు నమ్మకమైన సంరక్షణకారి
కిర్లోస్కర్-ఏషియా స్టార్టరు

● సాగనైనది ● మన్నికైనది
● పొదుపైనది
ఈ క్రింది రకాలు స్టార్టర్లు లభిస్తాయి
డైరెక్ట్-ఆన్-లైన్ స్టార్టరు 10 హెచ్.పి. వరకు.
ఆటోమేటిక్/మాన్యువల్ ఆటోట్రాన్స్ స్టార్టర్లు 20 హెచ్.పి. వరకు.
అయిల్ ఇమ్మర్స్డ్ స్టార్ డెల్టా స్టార్టరు 50 హెచ్.పి. వరకు.
అలాంత ఇమ్మర్స్డ్ సోలర్-రోటర్ స్టార్టరు 70 హెచ్.పి. వరకు. పేర్కొన్న ఉద్దేశాలకు స్టార్టరు 70 హెచ్.పి. పైన వివరాలకోసం మా డీలర్లను సంప్రదించండి, లేదా వ్రాసి కనుక్కోండి.



STUSA 763

తయారీదారులు: కిర్లోస్కర్-ఏషియా లి., బెంగుళూరు 24
మార్కెటింగ్‌వారులు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, కిర్లోస్కర్ టవర్, తిలక్ రోడ్, పూనా-2

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్: 338. రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్-3

డీలర్లు: హైదరాబాద్ జిల్లాకు *ఆంధ్రప్రదేశ్ కంపెని. రాష్ట్రపతిరోడ్. సికిందరాబాద్, *ఎగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కంపెని. రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్ మెదక్ జిల్లాకు *ఉప్పల మల్లేశం, వల్లభాయ్‌పటేల్‌రోడ్, మెదక్ *అయిజాజ్ అండ్ బ్రదర్స్ మెయిన్‌రోడ్, జహీరాబాద్ *అయిజాజ్ అండ్ బ్రదర్స్ మెయిన్ రోడ్ నారాయణఖేడ్, *శామ్‌సన్ ఇంజనీరింగ్ కంపెని, మోతిమహల్‌టాకీస్ ఎదుట, నంగారెడ్డి *మంజీరా అండ్ కంపెని. నంగారెడ్డి

అదిలాబాద్ జిల్లాకు, *రమేష్ ఎలక్ట్రికల్ అండ్ జనరల్ స్టోర్స్ బోక్ *డైనమిక్ ఎలక్ట్రికల్స్. బస్‌స్టాండ్ వద్ద, నిర్మల్ *సి రామచంద్రారెడ్డి అండ్ కంపెని గాంధిచౌక్, అదిలాబాద్ *ఎమ్ ఎమ్ లేగ్‌నర్‌సిల్క్ కాలనీ, సిర్పూర్ కాగజ్‌నగర్, *కాగజ్‌నగర్ ఆటో సర్వీస్. సిర్పూర్ కాగజ్‌నగర్, *సాగర్ ఏజెన్సీస్, నిర్మల్ నిజామాబాద్ జిల్లాకు, *శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగ్ కంపెని. కామారెడ్డి. *ప్రగతి ఎలక్ట్రిక్స్, స్టేషన్‌రోడ్, నిజామాబాద్ *శ్రీ బాలాజీ లైట్‌హౌస్, బాన్సువాడా *నిజామాబాద్ ఎగ్రికల్చరల్ ఏజెన్సీస్. దేవిరోడ్, నిజామాబాద్ *రాజేశ్వర్ ఏజెన్సీస్, మెయిన్‌రోడ్ బోధన్ *మ్మంతిల్లాకు రావూస్ ఏజెన్సీస్ భద్రాచలంరోడ్ (ఆర్ ఎస్) కొత్తగూడెం *శ్రీ రాధాకృష్ణ ఎలక్ట్రికల్స్ గాంధిచౌక్ *మ్మం, *శ్రీ సీతారామఆటో ఏజన్సీ కళ్యాణమండపంరోడ్, భద్రాచలం *తెలంగాణా ట్రేడర్స్, *మ్మం కరీంనగర్ జిల్లాకు. రాగి లింగమూర్తి అండ్ కంపెని ఉస్మాన్‌గంజ్ కరీంనగర్ *ముల్కనూర్ కోవరేటివ్ రూరల్ బ్యాంక్ లిమిటెడ్ ముల్కనూర్‌కు వరంగల్ జిల్లాకు, శ్రీ కనుమహరనాథ్ ఇంజనీరింగ్ కంపెనీ జైపకాష్‌నారాయణ్‌రోడ్ వరంగల్ *శ్రీనివాస ఇంజనీరింగ్ కంపెని, నర్సంపేట్ *శ్రీనివాస ఇంజనీరింగ్ కంపెని స్టేషన్‌రోడ్ మహబూబాబాద్ *తెలంగాణ ట్రేడర్స్. జైప్రకాష్ నారాయణ్ రోడ్ వరంగల్ నల్గొండజిల్లాకు ప్రతాప్ ఎలక్ట్రికల్స్ పర్కూస్ మెయిన్‌రోడ్ నల్గొండ *రమేష్ ఎలక్ట్రికల్ స్టోర్స్. కుపనగిరి *నాగార్జున ట్రేడర్స్ బస్‌స్టాండ్ నల్గొండ *రమ ఇంజనీరింగ్ కంపెని మరిగూడెం తాలూకా దేవరకొండ *కిసాన్ సహాయక్ సెంటర్, మెయిన్‌రోడ్ నూర్యాపేట *శ్రీ వెంకటేశ్వర టాక్టర్స్ స్పేర్ పార్ట్స్ అండ్ ఆటోమొబైల్స్, మెయిన్‌రోడ్. నూర్యాపేట. మహబూబ్‌నగర్ జిల్లాకు శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కంపెని. స్టేషన్‌రోడ్ షాద్‌నగర్ హైదరాబాద్ ఇండస్ట్రియల్ కో అపరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ న్యూఖన్ స్క్వాంరోడ్, మహబూబ్‌నగర్ *శ్రీనివాసఏజెన్సీస్, న్యూఖబార్. జడ్చర్ల *శ్రీ వెంకటేశ్వర ఎలక్ట్రికల్ స్టోర్స్ గద్వాల *రవీ ఇంజనీరిం�్, కంపెని. స్టేషన్‌రోడ్. షాద్‌నగర్.

చిత్రభూమి

పరిశ్రమలో ఉత్సవాలపట్ల సభ్యుల నిర్లక్ష్యం

నుపసిద్ధ దర్శక నిర్మాత నటుడు అయిన వి శాంతారామ్ చలనచిత్ర పరిశ్రమలో 60 సంవత్సరాల గడిపి పరిశ్రమ న్నపించారు అయితే ఈ సందర్భాన్ని చలనచిత్ర పరిశ్రమవారు ఎందుకో నిర్లక్ష్యంచేశారు కొంతకాలం క్రితం శాంతారామ్ కుటుంబ సభ్యులు. ఆయనను రాజ్ కమల్ స్టుడియోలో సన్మానించారు ఇప్పుడు మరొకసారి పరిశ్రమవారు శాంతారామ్ పట్ల తమ గౌరవాన్ని ప్రదర్శించుకోడానికి ఆయనకు సన్మానం జరిపాలని సంకల్పించారు కాని బొంబాయి పరిశ్రమ ఈ నాటికి కదిలలేదు

శాంతారామ్ కొల్హాపూర్‌లో తమ చలనచిత్ర జీవితం ప్రారంభించారు తర్వాత పూనా మారి చివరకు బొంబాయిలో స్థిరపడిపోయారు 1942 లో ఆయన వాడియాల నుండి స్టూడియో కొని దానికి రాజ్‌కమల్ కళామందిర్ అని పేరు మార్చారు ఆనాటి నుండి ఆ స్టూడియోను నిర్వహిస్తూ చిత్ర నిర్మాణం కొనసాగిస్తున్నారు

వజ్రోత్సవం

ఇలాగే బిలిమ్ ప్రదర్శన పరిశ్రమ అభివృద్ధానికి గురైనది చలన చిత్ర పరిశ్రమ పదోత్సవాలు ఈమధ్య జరిగాయి. ఈ చరిత్రాత్మకమైన ఉత్సవాలకు పరిశ్రమలోనివారు చాలమంది రాలేదు ఎగ్జిబిటర్లకు మాత్రమే ఈ ఉత్సవాలు పరిమితమై పోయాయి

మాస్కో ఉత్సవాలకు భారత ప్రతినిధులు

మాస్కోలో ఈ నెల 19వ తేదీ నుండి జరుగుతున్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో పాల్గొనడానికి డిటెక్టివ్ కుమార్, సైరాబాను హెలికాప్టర్ మాస్కో వెళ్ళారు

ఈ ఉత్సవాలలో భారతదేశపు ఎంట్రీగా ప్రదర్శించబడుతున్న "సగినమహాతో" దర్శకుడు తపనసిన్హా నిర్మాత హేమన్ గంగూలీ కూడా వెళ్ళారు

ఈ ఉత్సవాల సందర్భంగా ఇక్కడ భారతీయ చిత్రాల ప్రత్యేక ప్రదర్శన ఒకటి జరుగుతుంది అందులో "రేష్మా ఔర్ షేరా" హిందీ రాంచీ జాతీయ నృత్యబృంద బిజలి, ఆనందీ ఏక్ డెఖ్ కంకు చిత్రాలను ప్రదర్శిస్తారు భారత చలనచిత్ర ఎగుమతిదారుల అధ్యక్షుడు ఎ. ఎం తారిక్ ఈ ఉత్సవానికి హాజరవుతారు

"అనూరాధ"లో ఒక సన్నివేశం

సాగర్‌వారి "భాగ్యవంతుడు"లో గుమ్మడి యన్ వరలక్ష్మి, బేబీ రోజారమణి

ఆల్జీరియాకు భారతచిత్రాలు

ఆల్జీరియాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో కొన్నారు

పనిచేస్తున్న చలనచిత్ర సంస్థ ఈ సంవత్సరాంతంలోగా షరో 30 అధిపతి మహమ్మద్ బొలద్ సా 40 భారతీయ చిత్రాలను కొంటామని మూసా వెల డాలరుకు 6 భారతీయ చిత్రాలను తెప్పారు కొనుక్కున్నారు ఢిల్లీకి వెళ్ళారు

ఇందులో 11 రంగుల చిత్రాలు ఇదు నలుపు చిత్రాలు

మూసా బొంబాయిలో పదిరోజులు ఉండి 82 చిత్రాలు చూసి అందులో 16 ఆల్జీరియాలో యేటా 400 విదేశీ చిత్రాలు ప్రదర్శనకు వస్తుంటాయి. ఇందులో అధిక భాగం ఫ్రాన్స్ నుండి వస్తాయి ఈ చిత్రాలకు అరబీలో ఫ్రెంచి భాషలో సబ్‌టైటిల్స్ వేస్తారు

గాలివాన

(8వ పేజీ తరువాయి)

పాపం! అప్పుడు మోహన్‌ను ఆ దుర్మార్గుడు ఎంతగా గాయపరచాడో! .....

"మోహన్‌కు త్రిలోపట్ల చాలా గౌరవం త్రిని గౌరవించనివాన్ని ఈ సంఘంలోంచి వలివేయండి" అంటూ ఆ నాడు త్రి వంశీమోహన్ కార్యాలయంలో ఎంత చక్కగా ఉపన్యసించాడు మోహన్ వర్తమాతమే కాదు గొప్ప నాటకుడుకూడా తన ఫోటో అల్బం చూపినా "ఇది గోనేసు ఈ అమ్మాయి కలసివెళిన ఎంతాటి నృత్యం ఫోటో చూడు నేను ఈ అమ్మాయిని జిల్లెలా ప్రేమిస్తున్నాను" అన్నాడు అబ్బ! ఎంత విశాలహృదయుడు మోహన్; అంతటి ఉన్నాయనినే తాను పెంచబడటం నిజంగా తన అదృష్టం త్రిగా తన జీవితం ధన్యమయింది

ఉన్నట్టుండి బసాప్‌లో లేదిన కలకలానికి ఆమె మదురమైన ఆలోచనలకు అంతరాయం కల్గింది వాన కొద్దిగా తగ్గింది రోడ్డు ప్రక్కనుండిపోయే కాలువల ప్రవాహధ్వని స్పష్టంగా వినబడుతోంది బసాషెడ్‌లోచేరిన జాళ్ళంతా బయటికి వెళ్ళిపోతున్నారు. అంతలోనే లైటులెలిగాయి బసీకూడా వచ్చి ఆగింది దూరంగా నిల్చున్న ప్రయాణీకులందరూ ఇస్టేచుట్టూ గుమిగూడారు సరోజ బస్సు ఎక్కలేదు పూర్తిగా తడిసిన చీరతో ఎలా వెళ్ళడం! అని ఆలోచనా తిన్నగా ఇంటి దారి పట్టింది "పది నిమిషాల్లో చీరె మార్చుకొని రావాలి" అనే నిర్ణయంతో గబగబ నడక ప్రారంభించింది కాస్సేపట్లో మళ్ళీ మేమూలు గట్టిబాయ్ లకిడికాపూల్ బ్రిడ్జి చేరగానే మళ్ళీ వర్షం ప్రారంభమయింది వర్షం మొదలుకాగానే లైట్లు మెలిగాయి. బిడ్డి అంతా చీకటిమయమయి పోయింది సరోజ భయం భయంగా నడక సాగించింది దారి తెలియడంలేదు అడుగులు తడబడుతున్నాయి. ఇంటలో తన వెనక ఎవరో వ్యక్తి తనను అనుసరిస్తున్నట్టుగా పసిగట్టింది భయం - చలికంది గట్టిగా ఆమెకు బిగిసింది అరుదామనుకుంది. నోటమాట రాలేదు ఇంతలో ఆమె భుజం మీద ఆ వ్యక్తి చేయిపడింది అతను వికృతంగా నవ్వుతున్నాడు అవన్నీ గట్టిగా నెట్టివేయాలనుకుంది ఆ ప్రయత్నంలో ఓడిపోయి అతనికి తన చేతిని అందించింది గట్టిగా నగరం దద్దరిలేటట్టుగా అరవాలనుకుంది విపరీతమైన భయం ఆమె నోరును నొక్కింది. ఆమె కండలో కన్నీరు ధారగా కారసాగాయి స్మృతిపథంలో మోహన్ మెదిలాడు ఆనాడు మోహన్ చదివిన సంఘటన మెదలింది కండ్లు మూసుకొని "మోహన్" నువ్వు ప్రత్యక్షమై ఈ దుర్మార్గున్ని నామరూపాలు లేకుండా చేయి" అని ప్రార్థించింది ఇంతలో అతను సరోజను దగరకు లాగ ప్రయత్నిస్తున్నాడు సరోజ నోరు బలంగా నొక్కిపెట్టి ఆకాశం గట్టిగా ఉరిమింది.

ఆ ఉరుముతోపాటు ఓ మెరుపు మెరసింది ఆ మెరుపు వెలుగులో సరోజ ఆ దుర్మార్గుని ఆకారంచూచి అదిరిపోయింది అలాగు సరోజనుచూచి నిశ్చేష్టుడు పట్టు వదిలాడు నేరస్తుడలా, వంపకుడిలా పారిపోతున్నాడు సరోజ చాలా సేపటికి లేచుకొంది "మోహన్" అని అరిచింది "ఎంత మోసపోయాను! ఎంత మోసపోయాను" అదేపదే అనుకొంది "ధ్యాంక్ గాడ్! "గాలివాన" ద్వారా ఈ నీచుని అసలు రూపు బయటపెట్టావ్ థ్యాంక్యూ" అనుకొని గట్టిగా నిట్టూర్చింది, ఇంతలో లైట్లు వెలిగాయి వాన తగ్గింది.

సాంఘికమిక వ్యాధులు

(8వ పేజీ తరువాయి)

బలహీనులగు మానవులు ఒకరి నొకరు హింసించుకొనుటకు ప్రయోగించు అస్త్రములు గూడ కారణములు కాగా, ప్రయోగింపబడినవారు తాక ప్రయోగించువారు కూడా వాని ప్రభావమునకులోనై నశించుదురు. ఇది ఈ నాటి ఆణవిక యుగమునకు సంబంధించిన పరమ సత్యము అయ్యది మనము ప్రత్యక్షముగా జూచు సంగతి గూడనదియే అయ్యది

యేమన మనకు ఉపఖండమగు పశ్చిమ పాకిస్తానము తూర్పు పాకిస్తానీయులయెడ నెఱపు అమానుష కృత్యములకు పాల్పడి లక్షలాది సంఖ్యలో మృత్యువాతబడుటయే గాక ఆ ప్రదేశమునందు గల నీరు వాతావరణము మొదలగునవి చెడి పరిసర ములందనేకులకు కలరా మొదలగు వ్యాధులు వ్యాపించుట మనము నేడు చూచుచునే యున్నాము ఇదియే జనపదోద్వంసమునకు హేతువు ఇటులే అనేకములగు ఉదాహరణములను జెప్పవచ్చును. దీనికి చరకుడు మొదలగు మహర్షులు నివారణోపాయములను గూడ నుడివి యున్నారు ఇలాంటి జనపదధ్వంస కారణములు స్థానికముననే గాక అనేక చోటుకు వ్యాపించుననుటకు నడుమ నడుమ జరుపు అణ్వస్త్రపాటవ పరీక్షల వలన దాని ప్రభావము లోకమంతయు వ్యాపించి పూ మొదలగు వ్యాధులు ఎల్లరకు వచ్చులు మన మెరంగిన విషయమే ఇందుకు నివారణోపాయములలో ముఖ్యముగా కలుషిత వాతావరణమును పరిశుద్ధ మొనరించుటకుగాను యజ్ఞయాగాది కృతులవలన జరుపుట ముఖ్యావసరము ఏలనగా పీడమంత్రోచ్చారణము వలనను హోమాదులలో నువయోగించు చందనము, తిలలు, నేయి, సాంబ్రాణి మొదలగు సుగంధ ద్రవ్యాదుల వలనను తత్ప్రదేశ వాతావరణమేగాక, పరిసరములందలి వాతావరణము గూడ పరిశుద్ధమై రోగము క మొనరించును. ఇక ఛేరీ మృదంగాది వాద్య సమూహధ్వనులవలనను ఆయా సమయములందెగురు పతాకములవలనను, వాతావరణము నిర్మలమగునని చెప్పిరి అనగ కొన్ని రకములగు పావురములు. పతాకములందు పూని వాయించినచో ఆ ధ్వని యెంత వరకు వ్యాపించునో అంతవరకు వాతావరణము పవిత్రమగునని చెప్పిరి ఉదాహరణమునకు కల్పస్థానమునందు విషహరమును గూర్చి ఆర్షభాగదము అను ఔషధమును, కొన్ని మూలికలుజేర్చి పైతయారు చేసినజెప్పిన దానికి అనగా ఛేరీ పతాకాదులకు పూయవలయునని చెప్పబడి యున్నది. ఆయా ఔషధముల పేర్లు చెప్పి

"ఏతేన భేర్యః పటహాశ్చ దిగ్ధావతాశ్చ నిరీక్ష్య సర్వోవిషాలి భూతాహ్యరిషభవంతి

ఇటులే కొన్ని ఓషధులను భేరీమృదంగాదులయందు పూసి వాయించినచో శత్రువులు భయకంపితులగుదురని చెప్పబడియున్నది పూర్వము నుండి అనుశ్రుతముగ గ్రామములలో కలరా మొదలగు వ్యాధులు వ్యాపించునపుడు ఢప్పుల, భేరీలు మొదలగు వాద్యములు వాయించుటయు మొదలగు క్రియలు పై వైద్యవిశేషమునకు సంబంధించినవిగానే గాన్పించుచున్నవి

ప్రస్తుతము జనపదోద్వంసము రిన కిట్టుటకు, తన్నివారణోపాయములను కుశలురగు వైద్యవరులచే చేపట్టి ప్రభుత్వమువారు దేశమును రక్షించగలరని ఆశింపనైనది

లంసా
చాకొలెట్ టీ
లాసా
స్పెషల్ టీ
ఒకసారి పయత్నించి రుచి చూడండి మళ్ళీ వదలి పెట్టరు

నీలగిరి టీ ఎంపోరియం
మోజంజాహీ మార్కెట్, హైదరాబాద్

ప్రకటన

యిందుమూలముగా తెలియజేయడమేమనగా మదక్‌జిలా అబ్కారీ దుకాణముల 1972-72 కొరకు ఈ కింద సూచించబడిన లెటిలు మరియు స్థలములలో వేలము వేయబడును

తేది మరియు సమయం	వేలమువగు స్థలము	దుకాణముల వేలము వేయబడు తాలూకాపేర్లు
9-8-1971 నుండి 17-8-1971 ఉదయము 10 గం॥ నుండి సాయం తం 6 గం॥వరకు	సంగారెడ్డి మోతిమహల్ (సంగారెడ్డి)	1 ఆందోల్ (జోగిపేట) 2 సంగారెడ్డి 3 జహీరాబాద్ 4 నారాయణఖేడ్ 5 మెదక్ 6 నర్సాపూర్
18-8-1971 నుండి 21-8-1971 వరకు	సిద్దిపేట పబ్లిక్ సెన్సరు హాలు (సిద్దిపేట)	7 సిద్దిపేట 8 గజ్వేల్

పై మీటింగులో పాల్గొనదలచినవారు యితర వివరములు మరియు నిబంధనలు, వరతులు మొదలగు వివరములకొరకు ఈ కింద చూపబడిన ఆఫీసరునుకాని లేక మెహర్రీరు అబ్కారీ దఫేదార్ వద్దనుండికాని విచారించవచ్చును

అసిస్టెంట్ కలెక్టర్
(అబ్కారీ) మెదక్ జిల్లా

పాత తరహా వైద్యాలెందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' బాధను ఎంతో త్వరగా తగ్గించేటప్పుడు.



అయింట్‌మెంటులు, పూతలు, మామూలు బిళ్ళలూ-ఇవన్నీ పాత తరహావి. అవి పనిచెయ్యటానికి ఎంతో కాలం తీసుకుంటాయి. అంతకాలమూ మీరు బాధను అనుభవించాల్సి వస్తుంది.

నొప్పిని తగ్గించేటందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' శాస్త్రీయమైన ఆధునిక నివారణ. మీకు సత్వర నివారణ కలిగించేటందుకు, మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' మామూలు బిళ్ళలుకంటె రెట్టింపు పైగా త్వరగా పనిచేస్తుంది.

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్ళలు. అవసరమైతే మళ్ళీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ళ లేక మీ డాక్టరు సలహాననుసరించి వేసికొనవలెను.

నొప్పిని అతిశీఘ్రంగా తొలగించడానికి 'ఆస్ప్రో' మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది.

నికోలస్ తయారు

A G 53(S) TL

ఆరోగ్యానికి పురోగమనం



7 విటమిన్లు కలిగిన పాపల అమూల్ మిల్క్ ఫుడ్‌తో

ఉచితం! వివరణాత్మకమైన సచిత్ర అమూల్ బేబీ పుస్తకము కొరకు, 60 పైసల తపాలా బిళ్ళలు అతవరచి, ఈ చిరునామాకు ఇప్పుడే వ్రాయండి: పోస్ట్ బ్యాగ్ నెం. 10124, బొంబాయి-1. ఇంగ్లీషు, హిందీ, తెలుగు, తమిళం, బెంగాలీ, గుజరాతీ భాషలలో లభించగలదు.

ఈ విటమిన్లతో బాటు పాపల అమూల్ మిల్క్ ఫుడ్, ప్రొటీన్, కార్బోహైడ్రేట్, క్రొవ్వు, మరియు ఖనిజాలతో సంతులితము చెయ్యబడింది.

ASP/ABF-63